# గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

## - ఇఓఆర్డి అనిల్‌కుమార్



మాట్లాడుతున్న ఈఓఆర్‌డి అనిల్‌కుమార్

**కనగానపల్లి, జులై 23 ప్రభాతవార్త**
గ్రామాల అభివృద్ధికి సచివాలయ సిబ్బంది గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈఓఆర్‌డి అనిల్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో మంగళవారం గ్రామ సబ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాల్లో శానిటేషన్, ఓడిఎఫ్, జెజెఎం, ఎస్ఎల్‌డబ్ల్యూ ఎం.వాటిపై ఈఓఆర్‌డి అనిల్‌కుమార్ వారితో చర్చించారు. అనంతరం అనిల్‌కుమార్ మాట్లాడుతూ..గ్రామస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని అధిగమించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతునికి సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి నివాళులు

**అగళి, జులై 23 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న నాయకులు

అగళికి చెందిన ప్రముఖ నగల వ్యాపారి ఫణికుమార్(61) గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యూసి మెంబర్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఫణికుమార్ మృతి తీరని లోటని కుటుంబాన్ని ఓదార్చి ధైర్యాన్ని నింపారు.

# నగల వ్యాపారి ఆకస్మిక మృతి

**అగళి, జులై 23 ప్రభాతవార్త**
ఆర్యవైశ్య సంఘం నాయకుడు నగల వ్యాపారి ఫణికుమార్ (61) ఆకస్మికంగా గుండెపెటుతో మంగళవారం మృతి చెందినట్లు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు. నగల వ్యాపారం చేయడంతోపాటు కర్ణాటక బ్యాంకులో కూడా నగలను తూకం వేసి రుణాలు కావాల్సిన వారికి ధర నిర్ణయించి అంచనా వేసే ఉద్యోగం చేసేవారు. అందరితో కలుపుగోలుగా ఉండేవారు. ఆర్యవైశ్య సంఘంలో అధ్యక్షునిగా పని చేశారు. ఫణియప్ప ఆకస్మికంగా లో బీపీతో మృతి చెందడంతో కుటుంబంలో, గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. టిడిపి, వైఎస్ఆర్‌సిపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫణియప్ప మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఫణియప్ప మృతి, ఆర్యవైశ్య సంఘానికి తీరని లోటని ఆర్యవైశ్య సంఘం నాయకులు రమేష్‌బాబు, రాధకృష్ణ, వెంకటేష్, శివకుమార్, చంద్రప్ప తదితరులు అన్నారు.

# ఇండెంట్‌లేకుండా ఇసుకను తవ్వితే.. చర్యలు తప్పవు

## - సిఐ రాజ్‌కుమార్



విలేకర్లతో మాట్లాడుతున్న సిఐ రాజ్‌కుమార్

**అగళి, జులై 23 ప్రభాతవార్త**
ఇండెంట్ లేకుండా అధికారుల అనుమతి లేకుండా సువర్ణముఖి నది నుంచి ఇసుకను తవ్వి తరలిస్తే చర్యలు తప్పవని సిఐ రాజ్‌కుమార్ అన్నారు. అగళి మండలంలో దాదాపు 7 కిలోమీటర్ల వరకు సువర్ణ ముఖి నది ఉందని, అందులో పుష్కలంగా ఇసుక ఉందని, ఇల్లు, మరుగుదొడ్లు లాంటివి నిర్మించుకునే వారికి ఇసుక అవసరమైతే ఇండెంట్ తీసుకుని ట్రావెలింగ్ చార్జీలు చెల్లించి తీసుకెళ్లాలి కానీ, ఉచిత ఇసుకను ఎట్లాపడితే అట్లా సువర్ణ ముఖి ప్రాంతాల్లో తవ్వి కర్ణాటక ప్రాంతాలకు తరలించడం, అవసరం లేకున్నా ఇసుకను డంప్ చేయడం లాంటివి చేస్తే కేసులు పెట్టడంతోపాటు కఠినంగా చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. అగళి పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను సైతం పరిశీలించారు. కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఏఎస్ఐ శ్రీరాములు, సిబ్బంది ఉన్నారు.

# ఆనిమేటర్లకు బుక్ కీపింగ్‌పై అవగాహన

**అగళి, జులై 23 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఏసి నాగరాజు

మండలంలోని ఆనిమేటర్లకు బుక్ కీపింగ్‌పై ఏసి నాగరాజు అధ్యక్షతన అవగాహన కల్పించారు. బుక్ కీపింగ్‌తో పాటు స్త్రీ నిధి, బ్యాంక్ లింకేజ్, సిఎఫ్ తదితర విషయాలపై కూడా ఆనిమేటర్లకు వివరించారు. గ్రామీణ బ్యాంకు మేనేజర్ రవిచంద్ర మాట్లాడుతూ.. రుణాలు, జీరో వడ్డీ, సంఘాలకు ఎంత రుణాలు కేటాయిస్తారు మొండి బకాయిల రికవరీ తదితర విషయాలపై మాట్లాడారు. గ్రామైఖ్య సంఘంలో మహిళలు నేటికీ నిరక్షరాస్యులు ఉన్నారని, వారికి అన్ని విషయాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఐకెపి లీగల్ సెల్ కాంతరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సురేష్, సిసిలు, ఆనిమేటర్లు పాల్గొన్నారు.

# తిలక్, ఆజాద్ జయంతి వేడుకలు

**గుత్తి, జూలూ 23 ప్రభాతవార్త** : పట్టణంలో మంగళవారం రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో బాల గంగాధర్‌తిలక్ 168వ జయంతి, చంద్రశేఖర్‌ఆజాద్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అబూబకర్, రామ్మోహన్, కుల్లాయిబాబు, శామ్యూల్, నారాయణరెడ్డి, వెంకటనారాయణ, రామదాసు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# ఘనంగా యల్లమ్మతల్లి బోనాల ఉత్సవం



మహిళలు బోనాలను తీసుకెళుతున్న దృశ్యం

**గుత్తి, జూలై 23 ప్రభాతవార్త**
పట్టణంలోని కోట ప్రాంతంలో వెలసిన శ్రీరేణుకాయల్లమ్మతల్లి బోనాల మహోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పెద్దఎత్తున మహిళలు చలువ బోనాలను ఆలయానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు గావించారు. అమ్మవారిని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, ఎంకె చౌదరి, మాజీ సర్పంచు హుసేన్‌పీరా, పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



ఎస్ఐ నబీరసూల్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూలై 23 ప్రభాతవార్త**
అలవాటుగా చేసుకునే మాదకద్రవ్యాలు ప్రమాదకరమని వాటికి దూరంగా వుండాలని ఎస్ఐ నబీరసూల్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం డ్రగ్స్ పట్ల విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ ద్వారా తాత్కాలిక ఉపశమనం తప్పా అవి మరణానికి దారి తీస్తాయన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా వుంటూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరిదేవి అలంకారంలో శ్రీకన్యకాపరమేశ్వరి

**గుత్తి, జూలై 23 ప్రభాతవార్త**



సీనియర్ డిఎంఇకి సన్మానం చేస్తున్న దృశ్యం

గుత్తిఆర్ఎస్ పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో మంగళవారం ఆషాడమాసం పురస్కరించుకుని అమ్మవారిని కాయగూరలతో శాకాంబరిదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి వారాహిదేవి దివ్యపూజ, మంగళహారతి, తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం నూతనంగా పదోన్నతి చేపట్టిన రైల్వే డీజిల్‌షెడ్ సీనియర్ డిఎంఇ ప్రమోద్, మహిళా వెల్‌ఫేర్ ఆర్గనైజర్ జూటూరు ప్రియాంకను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం మహిళా కార్యదర్శి ఆనందలక్ష్మి, కొత్రికె అపర్ణ, కొత్రికె శిరీష, మహిళా మండలి, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# డెంగ్యూ అనుమానిత కేసు నమోదుపై స్పందించిన అధికారులు

**అమరాపురం, జూలై 23 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన అమరాపురంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్.షమీయుల్లా, ఎంపిడిఇ భాస్కర్‌ల ఆధ్వర్యంలో అమరాపురం గ్రామంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. అమరాపురం గ్రామంలో 14 ఏళ్ల బాలిక తీవ్ర జ్వరంతో పాటు డెంగ్యూ లక్షణాలతో మృతి చెందింది. దీంతో అమరాపురంలో డెంగ్యూ అనుమానిత కేసు నమోదైన సందర్భంగా 65 ఇళ్లలో పైరిత్రం మందును పిచికారి చేయడంతో పాటు నిల్వ వున్న మురుగునీటిలో అబేట్ మందును చల్లించడం జరిగింది. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఇంటి చుట్టుపక్కల చిన్న చిన్న పిల్లల్లో, పగిలిన సీసాల్లో, ప్లాస్టిక్ బిందెల్లో, పూలకుండీల్లో, సంపుల్లో, ఓవర్‌హెడ్ టాంకుల్లో నిల్వ వున్న నీటిలో డెంగ్యూ కారక దోమలు వృద్ధి చెందుతాయని వాటిలో నిల్వ వున్న నీటిని పారవేయాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని తెలియచేశారు. సాయంత్రం వేపాకు పొగ వేసుకోవడం, దోమ తెరలు వాడడం గురించి వివరించారు. ఎంపిడిఒ అదేశాల మేరకు పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టడం జరిగింది. గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటింటిలో జ్వరం కేసుల కొరకు సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భాస్కర్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీయుల్లా, పంచాయతీ సెక్రటరీ భాస్కర్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా, ఆరోగ్యకార్యకర్తలు, రాజశేఖర్, పాల్గొన్నారు.

# ఆగస్టు 6, 7 తేదీల్లో ఉరవకొండలో ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాలు

**ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త**



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 32వ ప్లీనరీ సమావేశాలు ఆగస్టు 6.7 తేదీల్లో ఉరవకొండలో రెండు రోజులపాటు జరుగనున్నాయి. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మస్తాన్, ఇతర అధ్యాపకులు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దార్థ్‌తో కలిసి ప్లీనరీ సమావేశాల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ మస్తాన్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సమస్యలపైన సామాజిక అంశాలపైన నిరంతరం రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎస్ఎఫ్ఐ కృషి చేస్తోందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దార్థ్, తరిమెల గిరి తదితరులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తూ భగత్‌సింగ్ ఆశయాలను ఎస్ఎఫ్ఐ కొనసాగిస్తోందన్నారు. ప్రతి సంవత్సరం విద్యారంగ సమస్యలపై చేసిన ఉద్యమాలను గుర్తు చేసుకుంటూ భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు దిశానిర్దేశం చేసుకోవడానికి ఈ ఏడాది ఉరవకొండ వేదిక కాబోతోందన్నారు. ఉరవకొండలో ఐటీఐ కళాశాలకు నూతన భవనాలు, చిన్నముష్టూరులోని ఆదర్శ పాఠశాలకు రహదారి ఏర్పాటు, ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలు, ముఖ్యంగా బాలికల వసతి గృహాల్లో మెరుగైన మౌళిక సదుపాయాలను ఏర్పాటు, జూనియర్ కళాశాలల్లో ఖాళీగావున్న అధ్యాపకుల పోస్టుల భర్తీ తదితర అంశాలపై ప్లీనరీలో చర్చించి ఉద్యమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సోము, హిరణ్య, సురేష్, నందు, అశోక్, హర్ష, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం మొక్కల పెంపక కేంద్రం పరిశీలన



మొక్కలను పరిశీలిస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, జులై 23 ప్రభాతవార్త**
ధర్మవరం ఎల్‌కెసి పురం లోని కేంద్రీయ మొక్కల పెంపక కేంద్రాన్ని మంగళవారం మంత్రి సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో ఏఏ రకాల మొక్కలు ఉన్నాయో అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో మొక్కలన్నింటికీ పురుగు పడటంతో మందు కొట్టాలని సూచించారు. ఈసందర్భంగా అక్కడ పని చేస్తున్న వారు కేంద్రీయ నర్సరీలో ఉన్న సమస్యలను మంత్రి సిబ్బందికి తెలియజేశారు. నర్సరీ చుట్టూ కాంపౌండ్ లేక పోవడంతో ప్రతిరోజు మద్యం సేవించేవారు వచ్చి నర్సరీను పాడు చేస్తున్నారని, కావున దీని చుట్టూ ఒక పెద్ద కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరారు. మంత్రి సిబ్బంది వారిష్, మల్లికార్జున ఈ సమస్యను మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# గుడిబండలో గ్రామ సభ

**గుడిబండ, జులై 23 ప్రభాతవార్త**



గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో స్థానిక సర్పంచు కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామ పంచాయితీలోని పలు సమస్యలపై చర్యలు నిర్వహించారు. అనంతరం పంచాయితీ పరిధిలోని అన్ని కుటుంబాలకు మరుగుదొడ్లు అందుబాటులోఉండాలని అలాగే డ్రైనేజీ వ్యవస్థ ద్వారా గ్రామంలోని మురికి నీళ్లను గ్రామం బయటకు చేరే విధంగా ఏర్పాట్లు చేయాలని అదే విధంగా పంచాయితీ కార్యాలయాలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి నాగరాజునాయక్, పంచాయితీ కార్యదర్శి ప్రకాష్, సచివాలయ సిబ్బంది గోవిందప్ప, గిరీష్, దేవిభాయ్, గ్రామస్తులు పారజాన్, మంజునాథ్, యువరాజ్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# పట్టు పంటపై అవగాహన కార్యక్రమం

**గుడిబండ, జులై 23 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఏడి రాజు

మండలంలోని మద్దనకుంట కేఎన్ పల్లి గ్రామంలో మడకశిర సెరికల్చర్ ఏడి రాజు పర్యటించారు. ఈ సందర్భంగా పట్టు పంటపై రైతులకు సమావేశం నిర్వహించి సలహాలు సూచనలు అందించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. పట్టు రైతులు వర్షా కాలంలో దోమలు బెడదను తగ్గించుకుని పట్టు పురుగులను సంరక్షించుకోవాలని తెలిపారు. అలాగే అధికారులు అందించిన సలహాలను సూచనలను పాటించి పట్టు పంటలో అధిక దిగుబడి సాధించి ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఓలు, ముత్తప్ప, రామాంజినేయులు, రియాజ్ కెఎన్ పల్లి, మద్దనకుంట గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకంలో కూలీలకు పనులు కల్పించండి- ఎపిడి లక్ష్మినారాయణ

**గుడిబండ, జులై 23 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఎంపిడిఓ లక్ష్మినారాయణ

మండలంలోని జంబలబండ, కరికెర పంచాయితీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపిడి లక్ష్మినారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులను కూలీలు సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించి కూలీలకు అవసరమైన పనులను కల్పించి కూలీలకు పూర్తి వేతనం అందే విధంగా చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బంగారమ్మ, ఏపిఓ భార్గవి, ఈసి లక్ష్మినారాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు కాచికుంట వెంకటేష్; దాస్, తిరుమలగౌడ్, లోకేష్, పవిత్ర శ్రీనివాసులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రత్యేక చొరవ

## -28న ఏపీజీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సత్యనారాయణ పర్యటనను జయప్రదం చేయండి -సన్నాహక సమావేశంలో ఏపీజీఈఏ ఉరవకొండ తాలుకా అధ్యక్షుడు వశికేరి మహేష్

**ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త**



ఏపీఈఈఏ సమావేశంలో మాట్లాడుతున్న తాలుకా అధ్యక్షుడు వశికేరి మహేష్

గ్రామ, వార్డు సచివాలయాల్లోని వివిధ విభాగాల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) ప్రత్యేక చొరవ తీసుకుంటుందని సంఘం ఉరవకొండ తాలుకా అధ్యక్షుడు వశికేరి మహేష్ అన్నారు. ఈనెల 28న అనంతపురంలో జరిగే సంఘం సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సత్యనారాయణ హాజరవుతున్న నేపధ్యంలో సన్నాహక ఏర్పాట్లలో భాగంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సచివాలయాల ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వశికేరి మహేష్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల జాబ్ చార్టర్, పదోన్నతులు, పే స్కేల్ తదితర అంశాలపై రాష్ట్ర అధ్యక్షుడి ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. సమావేశానికి సచివాలయ ఉద్యోగులందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీజీఈఏ గుంతకల్లు తాలుకా అధ్యక్షుడు వర ప్రసాద్, కమిటీ సభ్యులు విశ్వనాథ్, అహ్మద్, విజయ్, షఫీ, హనుమంతురెడ్డి, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రజల కలల రాజధాని నిర్మాణానికి కేంద్రం కట్టుబడి ఉంది

## - రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్



మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, జులై 23 ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని నిర్మాణం కోసం స్పెషల్ కేటగిరి కింద కేంద్ర బడ్జెట్‌లో ఈ ఏడాదికిగాను రూ.15వేల కోట్ల కేటాయించిన ప్రధానమంత్రికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటన ద్వారా పేర్కొన్నారు. రాష్ట్ర అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ విషయం ఈ బడ్జెట్ ద్వారా మరోసారి వెల్లడైందన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పందన

## - అమరావతికి, పోలవరానికి నిధులు ప్రకటించడంపై హర్షం
## - ఏపిలో ఇక పారిశ్రామికాభివృద్ధి పరుగులు పెడుతుంది



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, జులై 23 ప్రభాతవార్త**
రాష్ట్ర విభజన తర్వాత కేంద్ర బడ్జెట్‌లో తొలిసారి ఏపికి న్యాయం జరిగిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన బడ్జెట్‌పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత దశాబ్దా కాలంగా ఏపి అడుగుతున్న వాటిని కేంద్ర బడ్జెట్‌లో పొందుపరచడం సంతోషంగా ఉందన్నారు. అమరావతికి రూ.15వేల కోట్లు ఇవ్వడం వలన ఇక కలల రాజధాని నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో కేంద్రం స్పష్టంగా హామీ ఇచ్చిందని, వీలనైంత త్వరగా నిధులు కూడా కేటాయిస్తే ఏపి ప్రజలు సంతోషిస్తారన్నారు. అలాగే అన్నింటికంటే ముఖ్యంగా రాయలసీమకు ఈ సారి న్యాయం చేశారన్నారు. ఆగిపోయిన వెనుకబడిన ప్రాంతాలకు నిధులిస్తామని చెప్పడం ఆనందాన్నిచ్చిందన్నారు. రాయలసీమ, ప్రకాశం, కోస్తా ఆంధ్రలలో వెనుకబడిన జిల్లాలకు ఆర్థిక సాయం చేస్తామని చెప్పడం వలన ఈ ప్రాంత ప్రజల్లో ఆశలు చిగురించాయన్నారు. ఏపిలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి కేంద్రం ప్రకటనలు ఆర్థికంగా తోడ్పాటునందిస్తాయన్నారు. అలాగే పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్థిక సాయం ఇవ్వడం వల్ల పారిశ్రామికాభివృద్ధి పరుగులు పెట్టే అవకాశం ఉందన్నారు. కేంద్రం ఇంత సానుకూలంగా కేటాయింపులు ఇవ్వడం వెనుక చంద్రబాబు కృషి ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కోటగుడ్డం పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించిన భక్తులు, మహిళలు

**ధర్మవరం, జులై 23 ప్రభాతవార్త**



పూజలు నిర్వహిస్తున్న ప్రధాన అర్చకులు

ధర్మవరం ప్రజల ఆరాధ్య దైవం కోటగడ్డ పెద్దమ్మతల్లికి పట్టణంలోని జోగోనికుంట, సిద్దయ్యగుట్ట యాదవ వీధి భక్తులు,మహిళలు పలువురు భక్తిశ్రద్దలతో మంగళవారం బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి ఆలయ ప్రధాన అర్చకులు నిర్వాహకులు రాంప్రసాద్, పలువురు పట్టణ ప్రముఖులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మమ్మల్ని చల్లంగా కాపాడు తల్లి పెద్దమ్మ, వానలు కురిపించు, పెద్దమ్మ.. అందరినీ ఆరోగ్యంగా ఉండాలని దీవించమ్మా అంటూ మహిళలు పెద్ద ఎత్తున కోటగడ్డ పెద్దమ్మ తల్లిని పూజించారు. ఈ ఉత్సవంలో పలువురు మహిళలు పాల్గొని ధర్మవరం పెద్దమ్మ ఆలయం వద్దకు వెళ్లి అమ్మవారికి భక్తిశ్రద్దలతో బోనాలు సమర్పించారు. ప్రజలను నిత్యం సుఖసంతోషాలతో విరాజిల్లే విధంగా నిత్యంకాపలాకాస్తూ కాపాడుకునే పెద్దమ్మ తల్లికి ప్రతి ఏడాదిఈ ఉత్సవాలు నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని భక్తులు తెలియజేశారు.

# మహిళలు చట్టాలను అవగాహన చేసుకోవాలి

**కనగానపల్లి, జులై 23 ప్రభాతవార్త**
మండలంలోని నెమలి వరం గ్రామంలో మంగళవారం మహిళా శక్తి సొసైటీ అధ్యక్షురాలు సుబ్బమ్మ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోముఖ్యంగా సొసైటీ పాలకవర్గం సిబ్బంది సమాజంలో బాల్య వివాహాల పాత్ర గురించి మద్యపానం వల్ల కుటుంబంలో ఎటువంటి సమస్యలు వస్తాయనే విషయంపై నాటిక రూపంలో ప్రదర్శించడం జరిగింది. అలాగే సొసైటీ కార్యనిర్వహణాధికారి బి.కాంచన సమాజంలో మహిళల యొక్క పాత్ర గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా శక్తి సిఇఓ రమీజా, టింబక్టు కలెక్టివ్ గౌరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహిళా సొసైటీ సీఈఓ కాంచన

## పంటల సస్యరక్షణకు రైతు సేవా కేంద్రాలు తోడ్పాటునివ్వాలి

- ఏడిఏ సత్యనారాయణ



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఏడిఏ

**ఓబుళదేవరచెరువు, జూలై 23, ప్రభాతవార్త**

రైతులు సాగుచేసిన పంటలకు వ్యాధులు సోకకుండా వాటి సస్యరక్షణకు రైతు సేవా కేంద్రాలు తోడ్పాటునివ్వాలని కదిరి సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ రైతు సేవాకేంద్రం అధికారులకు సూచించారు. మండల పరిధి లోని కొండకమర్ల పంచాయితీ మజరా శేషయ్యగారిపల్లి తండాలో భాస్కర్‌నాయక్ సాగుచేసిన వేరుశనగ పంటను మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ అహ్మద్‌తో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వేరుశనగ పంటకు ఆశించిన ఆకుముడత తెగులు నివారణకు లీటరు నీటిలో 2 మిల్లీల క్లోరిఫైరిఫాస్ లేదా ప్రొఫినోఫాస్ లీటరు నీటిలో 2 మిల్లీలు కలిపి పిచికారి చేయాలన్నారు. అదే విదంగా ఆకుమచ్చ తెగులు నివారణకు లీటరు నీటిలో 3 గ్రాములు మ్యాంకోజెబ్ లేదా హెక్సా కొనజోల్ లీటరు నీటిలో 2 మిల్లీలు కలిపి పిచికారి చేయాలన్నారు. అనంతరం రైతు సేవా కేంద్రం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఏడిఏ మాట్లాడుతూ...కౌలు రైతులను గుర్తించి త్వరితగతిన గుర్తింపు కార్డులు అందచేయాలన్నారు. మట్టి నమూనాలు సేకరించి సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ పంపాలన్నారు. రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. పిఎం కిసాన్ ఫిజికల్ వెరిఫికేషన్ తొందరగా పూర్తి చేయాలన్నారు. అదే విధంగా మండల వ్యాప్తంగా రైతులు సాగుచేసిన పంటలు ఎలా ఉన్నాయో తెలుసుకుని రైతులకు తగు సూచనలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తపై విచారణ

**ఓబుళదేవరచెరువు, జూలై 23, ప్రభాతవార్త**



లబ్ధిదారులతో విచారణ చేస్తున్న పీడి

మండల పరిధిలోని కొండకమర్ల పంచాయితీ మజరా వీరప్పగారిపల్లిలో ఉన్న మినీ అంగన్‌వాడీ కార్యకర్త నాగమణి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన పలు అంశాలపై ఐసిడిఎస్ పీడి నాగమల్లేశ్వరి మంగళవారం విచారణ చేపట్టారు. మినీ అంగన్వాడీ కార్యకర్త నాగమణి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న పలు అంశాలపై పబ్లిక్ గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్‌కు ఆ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ ఆ శాఖ పీడి నాగమల్లేశ్వరికి దీనిపై విచారించి వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించిన నేపథ్యంలో పీడి మినీ అంగన్‌వాడీ కార్యకర్తపై వచ్చిన ఆరోపణలపై లబ్ధిదారులు, గ్రామస్తులతో విచారణ చేపట్టారు. అనంతరం పీడి నాగమల్లేశ్వరి మాట్లాడుతూ... గ్రామస్తులు తెలిపిన వివరాలను నివేదికలో పొందుపరచి కలెక్టర్‌కు పంపుతామన్నారు. జిల్లా కలెక్టర్ తుది నిర్ణయం మేరకు అంగన్‌వాడీ కార్యకర్తపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు రత్నమ్మ, గౌతమి, ఈశ్వరమ్మ, వరలక్ష్మి, గ్రామస్తులు ఆంజనేయులు, రామచంద్ర, కేశవ, సోము, నరేష్ ఉన్నారు.

## ఘనంగా మోహరం వేడుకలు

**ఓబుళదేవరచెరువు, జూలై 23, ప్రభాతవార్త**



నల్లగుట్లపల్లిలో మోహరం వేడుకలు

మండలంలోని గాజు కుంటపల్లి, నల్లగుట్లపల్లి గ్రామాలలో మంగళవారం ఆ గ్రామస్తులు మోహరం వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. హిందూ, ముస్లిం సోదరులు కలసి మెలసి మత సామరస్యానికి ప్రతీకగా ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగు రంగుల పూలు, ప్రత్యేక వస్త్రాలతో ఆలంకరించిన పీర్లకు ముజావర్లు ప్రత్యేక పార్థనలు నిర్వహించారు. అనంతరం పీర్లను అగ్నిగుండ ప్రవేశం గావించి జలధికి తీసుకువెళ్లారు. ఎలాంటి సమస్యలు, అవాంచనీయ సంఘటనలు జరగకుండా నల్లమాడ సిఐ రాజేంద్రయాదవ్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న డిపిఓ

**ఓబుళదేవరచెరువు, జూలై 23, ప్రభాతవార్త**

గ్రామాల్లో రోగాలు ప్రభలకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని డిపిఓ విజయ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం డబురువారిపల్లిలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఇటీవల కురుస్తున్న వర్షాలకు దోమల అధికంగా వ్యాప్తి చెందుతున్నాయని వాటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా రహదారుల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా మురికి గుంటల్లో బ్లీచింగ్ చల్లాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో ఫాగింగ్ చేయాలని సూచించారు. గ్రామానికి చెందిన రవీంద్ర అనే వ్యక్తి డ్రైనేజి సమస్యపై గ్రీవెన్స్‌లో కలెక్టర్ ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఈఓఆర్‌డీ రాజశేఖర్, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్‌లు స్పందించి సమస్యను త్వరితగతిన పరిష్కరించినందుకు వారిని అభినందించారు.

## ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో వనమహోత్సవం

**యాడికి, జూలై 23 ప్రభాతవార్త**



మొక్క నాటుతున్న దృశ్యం

మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో మంగళవారం అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 100 మొక్కలు నాటినట్లు అటవీశాఖ అధికారి నారపరెడ్డి తెలిపారు. మొక్కల పెంపకం వల్ల కలుగు ప్రయోజనాల గురించి ఈ సందర్భంగా అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది రామాంజినేయులు, మాధవి, చంద్రశేఖర్, వైద్యాధికారి శ్రీరామ్ కుమార్, వైద్యులు పరమేష్, సిబ్బంది గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం, నిరుద్యోగులు, మహిళ గ్రామీణ అభివృద్ధికి బడ్జెట్‌లో పెద్ద పీట వేయడంపై హర్షం వ్యక్తం



చింతా శరత్‌కుమార్‌రెడ్డి

**కదిరి, జులై 23 ప్రభాతవార్త**

వికసిత్‌భారత్ లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు జరిగాయని ప్రధానంగా నిరుద్యోగులు, రైతులు గ్రామీణ అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యతను ఇచ్చి బడ్జెట్‌లో తగినన్ని నిదులు కేటాయింపు చేశారని, బిజెపి కిసాన్‌మోర్చ ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పెద్ద పీట వేయడంపై మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థలో అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా 9 ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసిందన్నారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదక, ఉద్యోగ కల్పన, నైపుణ్య అభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇందన భద్రత, మౌలిక రంగం, పరిశోధన ఆవిష్కరణలు, తయారీ సేవలు లాంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకున్నారన్నారు. ముఖ్యంగా యువత కోసం ఐదు పథకాలతో పిఎం ప్యాకేజీ తీసుకొచ్చారని, ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో యువతకు కేంద్ర ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. విద్య, ఉపాధి కల్పన, నైపుణ్య అభివృద్ధిపై దృష్టి సారించిందని, దాదాపు 2 లక్షల కోట్ల రూపాయలను ఇందుకోసం కేటాయించిందన్నారు. ఉపాధి రంగం ఏదైనా తొలివేతనం జీతం కింద రూ.15వేలు నగదు బదిలీ జరిగే విధంగా చర్యలు తీసుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. వంద నగరాల్లో పారిశ్రామిక పార్కుల ఏర్పాటు మహిళల ఆస్తుల రిజిస్ట్రేషన్‌పై స్టాంపుడ్యూటీల తగ్గింపు, ఐదేళ్లలో కోటి మంది యువతకు ఉపాధి చేకూర్చే విధంగా ఇంటర్‌షిప్ పథకం, ప్రధానమంత్రి అన్నయోజన, మరో ఐదేళ్లు పొడిగింపు లాంటి అనేక అంశాలను బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## కృత్రిమ గర్భదారణపై రైతులకు అవగాహన



గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు చేసిన దృశ్యం

**యాడికి, జూలై 23 ప్రభాతవార్త**

మండలంలోని కోనఉప్పలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో మంగళవారం పశుసంవర్థకశాఖ సహాయ సంచాలకులు వైద్యులు సుధాకర్ పశువులకు లింగ నిర్ధారణ, వీర్యంతో కృత్రిమ గర్భదారణ గురించి రైతులకు వివరించారు. గ్రామ రైతులతో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి పాడి పశువులపై అవగాహన, గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. లింగ నిర్ధారణ, వీర్యంతో కృత్రిమ గర్భదారణ గురించి రైతులకు ఆయన వివరించారు. పశువులకు వచ్చే వ్యాధుల పట్ల రైతులు నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో వైద్యం అందించాలన్నారు. పాడిపశువుల సమస్యలు అనారోగ్యం తదితర వాటి గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ సుబ్బారెడ్డి, విజయలక్ష్మి, సచివాలయం వెటర్నరీ సుగుణ, అంజలి, శ్రావణి, సురేష్, వినోద్‌బాబు, సుధాకర్, ఆదిశేషు, గ్రామ సర్పంచు మారికే రామలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయింపు పట్ల బిజెపి నాయకుల హర్షం



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**పుట్లూరు, జూలై 23 ప్రభాతవార్త**

బిజెపి ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్ కేటాయింపు పట్ల బిజెపి మండల అధ్యక్షులు రాగేని రామాంజియాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతికి 15 వేల కోట్ల ప్రత్యేక సాయంతో ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టానికి మా ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అమరావతి అభివృద్ధికి 15 వేల కోట్ల ప్రత్యేక సాయం, అవసరాన్ని బట్టి అమరావతికి మరిన్ని నిధులు, పోలవరానికి పెద్దపీట వేసి త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామనడం అభినందనీయమన్నారు. రాయలసీమ ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి కింద నిధులు, విశాఖ - చెన్నై కారిడార్లో కొప్పర్తికి, హైదరాబాద్ బెంగళూరు క్యారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు కేటాయించడం పట్ల ఆయన ప్రధాని నరేంద్రమోడి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సిఐటియు మండల కమిటీ ఎన్నిక



సిఐటియు మండల కమిటిని ఎన్నుకున్న దృశ్యం

**అమడగూరు, జూలై 23 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎస్‌సి హాస్టల్ ఆవరణలో మంగళవారం సిఐటియు మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ, ఒడిసి మండల కన్వీనర్ కుళ్లాయప్పలు నూతన కమిటీని ఎంపిక చేశారు. ఇందులో భాగంగా సిఐటియు మండల కన్వీనర్గఆ ఏ.పుట్లవాండ్లపల్లి మద్దె కేశవ, కో కన్వీనర్‌గా కసముద్రం మాబాష, కోశాధికారిగా బావయ్య, వేణు, కమిటీ మెంబర్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శులు లక్ష్మినారాయణ, కుళ్లాయప్పలు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని, ఏ కార్మికునికి సమస్య వచ్చినా తక్షణమే స్పందించి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలన్నారు. అనంతరం మండల కన్వీనర్లు కేశవ, మాబాష మాట్లాడుతూ కార్మికులకు న్యాయం జరిగేలా పోరాడుతామని ఎక్కడ ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి లీడర్లు కిష్టమ్మ, సరస్వతి, ఆశా లీడర్లు అలివేలమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం సుధాకర్, కమిటీ మెంబర్లు, ఆటో యూనియన్ అధ్యక్షులు సుధాకర్, ఉపాధ్యక్షులు ఏ.మారప్ప, వేణుగోపాల్, వెంకటరమణ, మురళి, రామాంజి, మహేంద్ర, మూర్తి, నరసింహులు, సిఐటియు నాయకులు, కార్యకర్తలు, డ్రైవర్లు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## 12 నెలల కష్టానికి 11 నెలల జీతమే..

**అనంతపురం న్యూటౌన్, జూలై 23 ప్రభాతవార్త**

గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పట్ల, వేతన జీవులపట్ల ఎలాంటి కనికరం లేకుండా కఠినంగా వ్యవహరిస్తోందని ఈ ప్రభుత్వాలు కార్పోరేట్లకు అనుకూలంగా వేతన జీవులకు వ్యతిరేకంగా ఉన్నాయనేలా వ్యవహరిస్తున్నాయని వేతన జీవుల తన 12 నెలల కష్టం 11 నెలల జీవితంతో సరిపెట్టేలా కేంద్ర ప్రభుత్వ ఆదాయ పన్ను విధానాలు ఉన్నాయని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావులు ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ జరగాలి



విద్యార్థులతో కలిసి మాట్లాడుతున్న ఎంఈఎఫ్ జిల్లా నాయకులు

**కదిరి, జులై 23 ప్రభాతవార్త**

సుప్రీం కోర్టు తీర్పు వెలువడేలోపు ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ జరిగేలా విద్యార్థులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఇంటర్, డిగ్రీ విద్యార్థుల వసతి గృహంలో విద్యార్థులను జాతికి జాగృతం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేయాలంటే సుప్రీం కోర్టు తీర్పు వెలువడాల్సి ఉందని, ఈ నెల ఆఖరిలో లేదా, ఆగస్టుమాసంలో వెలువడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు వెలువడే లోపు ప్రతి గ్రామంలో జెండా ఎగురవేద్దామని నూతన నిర్మాణాన్ని ఎక్కడ చేపట్టాలో అక్కడ తక్షణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అజయ్, శ్రీనివాస్, రాహుల్, మనోజ్, శివ, తిరుపతిలు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగుపై అవగాహన



చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడిఏ సనావుల్లా

**కదిరి, జులై 23 ప్రభాతవార్త**

చిరుధాన్యాల సాగుపై రైతులకు కదిరి రూరల్ మండలంలోని కదిరి బత్తపల్లి గ్రామంలో మంగళవారం ఏడిఏ సనావుల్లా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సనావుల్లా మాట్లాడుతూ.. చిరుధాన్యాలైన కొర్ర, సజ్జ, రాగి, సామలు, అంటుకొర్రలు వంటి పంటలను పండించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని రైతులకు సూచించారు. చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల ప్రజల్లో వ్యాధి నిరోధక శక్తి, ఎముకల దృఢత్వం, ఆరోగ్యం పెంపొందించుకోవచ్చునని, తక్కువ ఖర్చుతో, తక్కువ నీటితో తక్కువ కాలంలోనే ఈ పంటలు అధిక దిగుబడులు ఇస్తాయని వివరించారు. కార్యక్రమంలో కదిరి వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి, రైతులు రఘునాథరెడ్డి, శాంతమ్మ, శరత్‌కుమార్‌రెడ్డి, ఆత్మా సిబ్బంది, ఎంఈఓలు, విహెచ్ఎలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కార్యకర్త పోస్టుపై విచారణ



విచారణ చేస్తున్న శింగనమల సిడిపిఓ ఉమాశంకరమ్మ

**యాడికి, జూలై 23 ప్రభాతవార్త**

మండలంలోని కేశవరాయునిపేట గ్రామంలోని అంగన్‌వాడి కార్యకర్త పోస్టుపై మంగళవారం శింగనమల సిడిపిఓ ఉమాశంకరమ్మ విచారణ చేపట్టారు. ఈ గ్రామంలో అంగన్‌వాడి ఆయాగా పనిచేస్తున్న రుక్మిణి అంగన్‌వాడి కార్యకర్త పోస్టుకు అర్హురాలని కానీ కొంత మంది దీనిని అడ్డుకుంటున్నట్లు అంగన్‌వాడి కార్యకర్త పోస్టు ఖాళీ చూపించి రీ నోటిఫికేషన్ వెలువడేలా ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా విచారణకు విచ్చేసిన శింగనమల సిడిపిఓ ఉమాశంకరమ్మ తన నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తానని పేర్కొన్నారు.

## ద్విచక్రవాహనం డీ వ్యక్తి మృతి

**బుక్కరాయసముద్రం జూలై 23 ప్రభాతవార్త**



మృతి చెందిన బండి తిరుపాలు

బుక్కరాయసముద్రం పోలీస్టేషన్ పరిదిలోని హెచ్ఎల్సీ కెనాల్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బుక్కరాయసముద్రం గ్రామానికి చెందిన బండి తిరుపాలు(60) సంవత్సరాలు మృతిచెందారు. స్థానికులు పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు బండి తిరుపాలు వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడిపేవారు దినచర్యలో భాంగా మంగళవారం ఉదయం వ్యవసాయతోటవద్దకు ద్విచక్రవాహనం (సూపర్ ఎక్స్ఎల్) వాహనం మీద ఇంటినుండి బయలుదేరి తోటవద్దకు వస్తుండగా హెచ్ఎల్సీ కెనాల్ సమీపంలో యూటర్న్ తీసుకుంటుండగా వెనుక వైపునుండి వేగంగా వస్తున్న ద్విచక్రవాహనం డీ కొనడంతో తలకు బలమైయిన గాయాలు కావడంతో తిరుపాలు అక్కడికి అక్కడే మృతిచెందాడు. మృతినికి భార్య కొండమ్మ తోపాటు ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబం ఆర్తనాధాలతో సోకిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్ట్ నిమిత్తం అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించారు. సిఐ వెంటేశ్వర్లు కేసునమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

## ఉద్యోగులను నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్

- ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్

**అనంతపురం న్యూటౌన్, జులై 23 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్ ఉద్యోగులను తీవ్ర నిరాశపరచిందని ఆంధ్రప్రదేశ్ స్టేట్‌ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన పెన్షన్ విధానంలో మార్పుల దిశగా కేంద్ర ప్రబుత్వం అడుగులు వేస్తోందనే ప్రచారం ఒకవైపు జరుగుతూ ప్రస్తుతం ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్‌లో పాత పెన్షన్ ప్రస్తావన లేకపోవడం సరైంది కాదని విమర్శించారు. ఉద్యోగుల ఇన్కమ్ ట్యాక్స్‌కు సంబంధించి పాత రెజీమ్‌లో ఎటువంటి మార్పులు చేయకుండా కేవలం కొత్త రెజీమ్‌లో మార్పులు చేస్తారని అన్నారు. పాత విధానంలో పన్నులు చెల్లించే ఉద్యోగులకు రాయితీ ఇవ్వకపోవడం వల్ల ఉద్యోగులు తీవ్ర నిరాశకు గురి అయ్యారని అన్నారు. ఉద్యోగులకు పాతపన్నుల విధానంలో 3 లక్షలు కాకుండా 7 లక్షల వరకు ఎటువంటి పన్ను లేకుండా మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్టాండర్డ్ డిడక్షన్ లక్ష రూపాయలు పెంచితే ఉద్యోగులకు మేలు జరుగుతుందని అన్నారు.

## మాతృ మరణాలను అరికట్టండి

- జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి



సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇమ్యూనైజేషన్ అదికారి యుగంధర్

**బుక్కరాయసముద్రం జూలై 23 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో మాతృ మరణాలను అరికట్టండి అని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పి. యుగంధర్ అన్నారు. మంగళవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగ ఆయన మాతృ మరణాల పై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వ్యాధి నిరోదక టీకాలు తద్వారా ప్రాణాంతక అంటువ్యాధులు ప్రభల కుడదని సిబ్బందికి ఆదేశాలు జారిచేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి లో ప్రసవాలు కావాలని సిబ్బందికి సూసించారు. ఆసుపత్రి ప్రాంగణంలో చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇందిరాప్రియదర్శిని వైద్యాదికారి వినోదుకుమార్, టి, మోహన్‌బాబు సిహెచ్ఓ పర్వీన్ హెచ్ఇ, శ్రీధర్ ఫర్మశిస్ట్, మంజుల, నిర్మల, స్టాఫ్ నర్సులు కరుణాకర్, ల్యాబ్‌టెక్నీషియన్ సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

## ఎపిజిఎల్ఐసి డిప్యూటీ డైరెక్టర్‌తో ఎస్‌టియు నాయకులు



డిప్యూటీ డైరెక్టర్‌తో మాట్లాడుతున్న ఎస్‌టియు నాయకులు

**అనంతపురం న్యూటౌన్, జులై 23 ప్రభాతవార్త**

జిల్లాలోని ఉపాధ్యాయులు ఉద్యోగుల ఎపిజిఎల్ఐసి సమస్యలపై జులై 16న వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా డిడిని మంగళవారం జిల్లా నాయకులతో సమావేశమై ఎపిజిఎల్ఐసి ఫైనల్ పేమెంట్లు, లోన్లు, మిస్సింగ్స్ క్రెడిట్స్, డెత్ క్లైయిమ్స్ ఇది వరకే అప్లై చేసిన అన్ని బాండ్‌ల క్లైయిమ్స్‌ను పరిష్కరించాలని డిడితో చర్చించారు. ఈ సందర్భంగా డిడి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజినేయులు, రాష్ట్ర అదనపు కార్యదర్శి జి.సూర్యుడు, రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణమోహన్, ఫణిభూషణ్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వి.రాజశేఖర్, జిల్లా నాయకులు నాగభూషణ్, రాజన్న పాల్గొన్నారు.

## ఘనంగా పామిడమ్మ జాతర

**పామిడి, జూలై 23 ప్రభాతవార్త**



ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న పామిడమ్మ

పట్టణంలో గ్రామదేవతగా వెలసిన పామిడమ్మ జాతరను భక్తులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతిఏటా శ్రీ విఠోబ స్వాముల బ్రహ్మోత్సవాలను పురష్కరించుకుని ఉట్లతేరు అనంతరం ఆశాడ బహుళ తధియన మంగళవారం పామిడమ్మ జాతరను నిర్వహించటం ఇక్కడ అనవాయితీగా వస్తుంది. వేకువజామునే దేవాలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు పూజలు చేపట్టారు. మహిమాన్వితురాలైన పామిడమ్మ అమ్మవారిని పూజించుట ద్వార పట్టణం సుభిక్షంగా ఉంటుందన్నది ప్రజల ప్రగాఢ విశ్వాసం. ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, పూజలను చేపట్టారు. కోరిన కోరికలను తీర్చే కొంగు బంగారంగా పిలువబడుతున్న పామిడమ్మ అమ్మవారికి దర్శించుకున్న భక్తులు పూజలను చేపట్టి తీర్థప్రసాదాలను స్వీకరిస్తూ అమ్మవారి కృఫకు పాత్రులయ్యారు. ఇక్కడ వెలసిన దుఖానాల్లో కొనుగోలు చేస్తున్న ప్రజలు, అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో పామిడమ్మ దేవాలయం కిటకిటలాడింది.

## కృష్ణ జలభాగ్య నిగమ భూపరిహార అక్రమాల గురించి దర్యాప్తు చేస్తాం



ప్రశ్నోత్తరాల సమయంలో జవాబిస్తున్న మంత్రి డికె.శివకుమార్

**బెంగళూరు, జూలై23, ప్రభాతవవార్త ప్రతినిధి**

కృష్ణాజలభాగ్య నిగమ ద్వారా సేకరించిన రైతుల భూములకు అపార మొత్తంలో పరిహారం పంపిణి జరిగింది. విజయపుర, బాగలకోట, రాయచూరు జిల్లాల్లో రైతుల నుంచి సేకరించిన భూములకు పరిహారం చాలదని కోర్టుల్లో ఉన్న 367కేసులకు ఒక్కోచోట ఎకరానికి 74లక్షల రూపాయల నుంచి కోటీ 25లక్షల వరకు పరిహారం పంపిణి జరిగింది. ఒక కేసులో అయితే ఏకంగా ఎకరాకు 5కోట్ల 35లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించిందని భారీ నీటిపారుదలశాఖ మంత్రి డికె.శివకుమార్ చెప్పారు. ఆయన మంగళవారం విధానసభ ప్రశ్నోత్తరాల సమయంలో బిజెపి సభ్యుడు బసవనగౌడ పాటిల్ యత్నాళ్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. గత సర్కారు హయాంలో కెబిజెఎన్ఎల్ కార్పొరేషన్ ద్వారా వందల కోట్ల రూపాయల అక్రమాలు జరిగాయి. పై మూడు జిల్లాల్లో 285 కేసుల్లో న్యాయస్థానాల తీర్పు ఆధారంగా పరిహారం పంపిణి జరిగింది. ఈ కేసుల్లో సర్కారు తరపున వాదించిన లాయర్లను వెంటనే వెనక్కి పిలిపించి కేసును దర్యాప్తు చేయిస్తామని చెప్పారు. కెబిజెఎన్ఎల్ అక్రమాల గురించి సమగ్రంగా దర్యాప్తు చేసి నిందితులను శిక్షిస్తామని విధానసభలో చెప్పారు. మరో 367 కేసుల్లో కోర్టు ఎకరాకు పునర్వసతి కింద ప్రతీ ఎకరాకు 5కోట్ల 35లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఇంత మొత్తంలో బెంగళూరు లోను రైతులకు సర్కారు పరిహారం ఇవ్వలేదని చెప్పారు. బసవరాజ బొమ్మాయి హయాంలో కెబినెట్ సబ్‌కమిటి ప్రతీ ఎకరాకు 25లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని సర్కారుకు సిఫార్సు చేసింది. భూపరిహారం పేరిట వేలకోట్ల రూపాయలను ఎక్కడనుంచి తెచ్చి ఇవ్వాలని ప్రశ్నించారు. లాల్‌బహదూర్ శాస్త్రి హయాంలో ఆలమట్టి ఆనకట్ట కట్టే నాటికి అక్కడి రైతులకు ఎకరాకు వెయ్యి రూపాయల నుంచి రెండువేల రూపాయలకు తమ భూములు ప్రాజెక్టుకు అప్పగించారని గుర్తుచేశారు. రాయచూరు జిల్లా మస్కినాలా ను కనకనాలా లోయకు డైవర్షన్ చేసే ప్రాజెక్టు కోసం 134కోట్ల రూపాయల డిపిఆర్ సిద్ధం చేస్తునట్లు సభ్యుడు బసవనగౌడ తుర్విహాళ్ ప్రశ్నకు బదులిచ్చారు. బెంగళూరులోని హెసరఘట్ట చెరువుకు ఎత్తినహొళె ప్రాజెక్టు ద్వారా 2025నాటికి నీటిని విడుదల చేసి చెరువు నింపుతామని బిజెపి సభ్యుడు ఎస్ఆర్.విశ్వనాథ్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. బెంగళూరుకు నీటిని అందించే హెసరఘట్ట, తిప్పగొండనహళ్లి రిజర్వాయర్లను కాపాడుకుంటామని మంత్రి చెప్పారు. హెసరఘట్ట చెరువుకు దొడ్డబళ్లాపుర వద్ద మాదేశ్వర గ్రామంలో నిర్మించే నీటి సేకరణ రిజర్వాయర్ నుంచి ఎత్తినహొళె నీరు మళ్లిస్తామని చెప్పారు.

